# కర్నూలు | నంద్యాల వార్త

17 అక్టోబర్ , 2024 గురువారం పేజీలు 4


## ప్రజలసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యం - ఎంఎల్ఏ జయసూర్య



**పగిడ్యాల, అక్టోబరు 16, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ జయసూర్య అన్నారు. పల్లె పండుగ గ్రామ పంచాయతీల వారోత్సవాలలో భాగంగా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, మండల కేంద్రమైన పగిడ్యాలలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు బుధవారం ఎంఎల్ఏ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జయజూర్య మాట్లాడుతూ పగిడ్యాల మండలంలో 2.50 కోట్లతో అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో కల్పించడం జరిగిందనీ, ఎన్డిఏ ప్రభుత్వ హయాంలో పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలు కావున గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఉచితంగా ఇసుకను అందజేయడం జరుగుతుందనీ అన్నారు. వర్షాలు కూడా విస్తారంగా పడుతున్నాయనీ అన్నారు. ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎంఎల్ఏ జయసూర్య అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, ఎపిఒ మద్దిలేటి, పగిడ్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, మండల టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, విజయచౌదరి, పడమర ప్రాతకోట సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ నాగశేషులు టిడిపి నాయకులు కార్యకర్తలు, అయా గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎఆర్ అడిషనల్ ఎస్పీకి..
# ఆత్మీయ వీడ్కోలు

**కర్నూలు విద్య, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లా నుండి బదిలీపై వెళుతున్న ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి నాగబాబుకు కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ అడిటోరియంలో జిల్లా ఎస్పీ బిందు మాదవ్ ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లాలో ఎఆర్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి నాగబాబు నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ విజయవాడకు వెళ్లారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బెస్ట్ అఫీసర్గా పేరుతెచ్చుకున్న నాగబాబు ఇంటలిజెన్స్ అఫీసర్గా నియమించారన్నారు. జి నాగబాబు నేపద్యం మొదట ఎఆర్ ఎస్ఐగా 1991లో పోలీస్శాఖలో చేరారు. ఎఆర్ఎస్ఐగా 1998 వరకు హైదరాబాద్ సిటిలో పనిచేశారు. ఆర్ఐగా సిటి పోలీస్ ట్రాఫిక్ వింగ్, సిటి సెక్యూరిటి వింగ్, ఎస్పీఎఫ్లో 2010 వరకు పనిచేశారు. డిఎస్పీగా రాజమంత్రి ఎఆర్లో పనిచేశారు. అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది సిఎం సక్యూరిటి వింగ్ ఐఎస్డబ్ల్యులో కర్నూలులో పనిచేస్తు నాన్క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. బదిలీపై ఇంటెలిజెన్స్ సెక్యూరిటి వింగ్ విజయవాడకు వెళ్లారు. ఈకార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం మహేష్కుమార్, డిఎస్పీలు శ్రీనివాసచారి, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, సిఐలు, ఆర్ఐలు, ఆర్ ఎస్ఐలు, డిసిఆర్బి సిబ్బంది, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆకాల వర్షం.. అపార నష్టం..!



**చాగలమర్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుండి భారీ వర్షం కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. రైతులు సాగు చేసిన మొక్కజొన్న, కంది, పత్తి, పూలతోటలు నీట మునిగాయి. దీంతో రైతులు అతలాకుతమయ్యారు. మండలంలోని తోడెండ్లపల్లె గ్రామంలోని శ్రీరాములుకు చెందిన మట్టిమిద్దె కూలింది. ఇంట్లో ఎవరు లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఇంటిలోని గృహోపకరణాలు ధ్వంసం అయ్యాయి. అలాగే గొడెగనూరు తదితర గ్రామాల్లో కూడ మట్టిమిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గొడెగనూరు లో రహదారిపై మహావృక్షం నేలకొరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ వర్షాలతో మండలంలోని వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.





## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్**

**ఆదోని, అక్టోబరు 16, ప్రభాతవార్త :**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్వారా భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో డివిజన్లోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాసభవన్, మెయిన్ మార్కెట్రోడ్డు, కిలిచిన్ పేట, రాజరాజేశ్వరినగర్, మార్కెట్యార్డులోని పలు ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ కృష్ణ, తహశీల్దార్ శివరాముడు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కాలువలు, నీటి వనరుల వద్ద చిన్నచిన్న గండ్లు పడకుండ నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత ంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి నష్టం సంభవించకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



## జొన్నపంటపై గడ్డి మందు పిచికారి చేసిన..కసాయిలు..!



**- లబోదిబోమంటున్న బాధితురాలు ఎల్లమ్మ**

**ఆలూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త**

పచ్చని జొన్నపంటపై గడ్డి మందు పిచికారి చేసిన సంఘటన బుధవారం మండల పరిధిలోని హులేబీడు గ్రామ రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు మణేకుర్తి గ్రామానికి చెందిన అగ్రహారం ఎల్లమ్మకు సర్వేనంబర్ 174/డిలో 9.82ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో రూ.1లక్ష50వేలు పెట్టుబడి పెట్టి జొన్నపంటను సాగు చేసింది. తనకళ్లెదుటనే కళకళలాడుతూ పచ్చగా ఉన్న జొన్న పంటకు గత రెండ్రోజుల క్రితం గడ్డి మందు పిచికారి చేసి పంటను నాశనం చేశారని బాధితురాలు వాపోయింది. తన కొడుకులే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని బాధితురాలు బోరున విలపించింది.





# భయం గుప్పిట్లో.. విధులు..!

- బ్రిటీష్ కాలంలో నిర్మించిన బిల్డింగ్లోనే విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది
- పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా.. ఇంతవరకు కనుకరించని అధికారులు

**ఆలూరు రూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త:**



ఆలూరు పట్టణంలో వర్షం కురిసిందంటే తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించాలంటే భయంగా ఉందని రెవెన్యూ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు బ్రిటిష్ కాలంలో నిర్మించిన బిల్డింగ్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని అది ఇప్పుడు కూలిపోవడానికి సిద్ధంగా ఉందని ఇదే విషయాన్ని పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు మా గోడును వెల్లబోసుకున్న ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని అధికారులు వాపోతున్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో బిల్డింగ్ పై పెచ్చులూడి చాలా మంది సిబ్బందికి గాయాలైన సందర్భాలు ఉన్నాయని వారు తెలుపుతున్నారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో భరత్ నాయక్కు తహసీల్దార్ గోవింద్ సింగ్ మరియు సిబ్బంది తమ సమస్యలను తెలుపగా ఆర్డీవో స్పందిస్తూ త్వరలోనే కలెక్టర్తో మాట్లాడి ఎక్కడైనా గవర్నమెంట్ బిల్డింగ్ ఖాళీగా ఉంటే అక్కడికి మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి అధికారి హామీ ఇస్తుంటారు కాని అదిమాత్రం నెరవేరడంలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి విధులకు ఇబ్బందులు లేకుండా అలాగే మా ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా బిల్డింగ్ కేటాయించాలని రెవెన్యూ అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# పల్లె ప్రగతికి.. బాటలు వేసిన ప్రజానేత..!

- : శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో కోట్ల నిధులు విడుదల
- : గ్రామ పంచాయతీ తీర్మాణాలలో అమోదం పొందిన పనులకు శంకుస్థాపన
- : నియోజకవర్గంలో రూ.20కోట్లతో నూతన సిమెంట్ రోడ్లు, డ్రైనేజికాల్వల పనులు ప్రారంభం
- : వందశాతం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నడులేని విదంగా నిధులు మంజూరు
- : నియోజకవర్గంలో పల్లె పండుగ గ్రామ పంచాయతీ వారోత్సవాలు





**ఆత్మకూరు, అక్టోబర్16, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పల్లె ప్రగతికి బాటలు వేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ప్రణాళికను సిద్దం చేసుకొని ప్రజా శ్రేయొస్సు కోసం పాటుపడుతున్న ప్రజా నేత అభివృద్ధి పథాకంలో ముందుకు దూసుకెళ్తూ గ్రామీణ ప్రాంతాలను పట్టణాలను తలపించే విదంగా సీసీరోడ్లు, డ్రైనేజి కాల్వలు, విద్యుత్ దీపాలు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా చేస్తున్న అభివృద్ధిపై ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గ్రామ పంచాయతీల తీర్మాణాలలో అమోదం పొందిన పనులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అభివృద్ది పనులకు భూమిపూజ చేస్తున్నారు.



నియోజకవర్గ స్థాయిలో రూ.20కోట్లతో నూతన సిమెంట్ రోడ్లు, డ్రైనేజి కాల్వల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వంద శాతం గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేసి ప్రజా అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రజా నేతగా రాజకీయ చక్రం తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామంలో గత వారం రోజుల క్రితం నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో పలు మండలాలతో పాటు గ్రామీణ ప్రాంతాలో అభివృద్ధి పనులు చేపట్టాలనే ఆశయంతో ముందుకు దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోని ఎన్నడులేని విదంగా అతి తక్కువ కాలంలోనే కోట్ల రూపాయాల నిధులను మంజూరు చేయించుకోని సంక్రాంతి పల్లెపండుగలు కళకళ లాడే విదంగా పూర్తి చేయాలని లక్ష్యసాధనతో గ్రామ పంచాయతీ వారోత్సవాల అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మరో వైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ప్రత్యేకంగా ఒక్కరోజు సమయాని కేటాయించి ఆయా మండలాలో ప్రజలకు అందుబాటులు ఉండే విదంగా వినతులను స్వీకరిస్తున్నారు. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కార మార్గం చూపిస్తూ మరి కొన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని నియజకవర్గ ప్రజలకు తనదైన శైలిలో భరోసా కల్పిస్తున్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని గ్రామీణ ప్రాంతాలను నేడు రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనుకున్న లక్ష్యాన్ని చేరే విదంగా వందశాతం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేయాలని ఆశయంతో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఉరకలు వేస్తున్నారు.

## రాష్ట్రంలో నంద్యాలకు ప్రత్యేక గుర్తింపు స్థానము తీసుకురండి

**నంద్యాల, అక్టోబరు 16, ప్రభాతవార్తప్రతినిధి**

స్వరాంధ్ర 2047లో బాగంగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న నిర్దిష్ట లక్ష్యంతో అదికారులు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టరు రాజకుమారిపేర్కొన్నారు. బుదవారము కలెక్టరేట్వీడియో కాన్ఫరెన్సు హాల్లోస్థూల దేశీయత్పత్తి అదాయ వృద్దిరేటుపై జిల్లా అదికారులకు నిర్వమించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బమగూ అమె మాట్లాడుతూ అంద్రప్రదేశ్ అభివృద్ది ప్రతి ఏడాది 15శాతము గ్రోత్ రేటు లక్ష్యంతో పని చేయాలిన రాష్ట్రం ముఖ్యమంత్రి అదేశిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అదేవాలు మేరకు అన్ని శాఖలు తమ వృదిరేటును ప్రతి ఏటా 15శాతముపెంచుకుంటూ నిర్దష్ట ప్రణాలికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలోనే జిల్లాకు ఒక ప్రత్యేక స్థానము తీసుకోచ్చేలా అదికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని వృద్దిరేటు సాదించేందుకు సమర్దవంతముగా పని చేయాలన్నారు. వ్యవసాయం. వ్యవసాయ అనుబంద రంగాలు పారిశ్రామిక రంగాలతో పాటు విద్య వైద్యం, ఇరిగేషన్ తదితరఅన్ని రంగాల్లో అభివృద్ధి నివేదికలు తయారు చేసే విదానముపై నిపుణులైన మాస్టర్లచే శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు సంబందించి అదాయ వృద్దిరేట్లను గణించి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేయడములో కీలక పాత్ర పోషిసుందన్నారు. తద్వారా గ్రామ, మండల జిల్లా స్థాయి ప్రణాలికలు రూపొందించి అబివృద్దిరేటును పెంచుకుంటూ ప్రజల జీవన ప్రమానాల మెరుగదలకు కీసి చేయాలన్నారు.





గ్రామాలకు సురక్షత మంచి నీటిని సరఫరా చేస్తే ప్రజలు అరోగ్యవంతులై తద్వారా జిడిపి పెరుగుదల తద్వారా ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల సంఖ్య తగ్గితే జిడిపి పెరుగుతుందని కలెక్టరు చెప్పారు. అంతకు ముందు స్థూల దేశీయోత్పత్తి అదాయ వృద్దిరేటుపై నంద్యాల మోడల్ స్కూల లెక్చరర్ మల్లికార్జునప్ప బేతంచెర్ల మోదల స్కూల్ లెక్చరర్ మరియదాసుల స్పష్టమైన రీతిలో జిల్లాదికారులకు అవగామణ కల్పించారు.

# శ్రీశైలం ఏఈఓను.. విధుల నుండి తొలగింపు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానంలో రెవిన్యూ విభాగంలో ఏఈఓ గా విధులను నిర్వర్తిస్తున్న ఫణిధర్ప్రసాద్ను విధుల నుండి తొలగిస్తు దేవస్థానం ఈఓ. డి.పెద్దిరాజు ఉత్తర్వులను జారిచేసారు. ఈయన విధుల్లో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడినట్లు హిందు జనశక్తి వెల ్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు దేవదాయశాఖ కమీషనర్కు పిర్యాదు చేయడం జరిగింది. ఈక్రమంలోనే విచారణాదికారిగా ఆర్జేసి చంద్రశేఖర అజాద్ విచారణ నివేదిక అందజేయడంతో విచారణ నివేదికల అదారంతో దేవదాయశాఖ కమీషనర్ ఎస్. సత్యనారయణ ఆదేశాల మేరకు ఏఈఓను విధుల నుండి తోలగించడం జరిగింది. ఈ విషయంపై స్థానిక ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.

# కోడుమూరులో ప్రారంభమైన ప్రైవేటు మద్యం దుఖాణాలు

**- ఇంకా.. అదే మందూ.. అవే ధరలా..?**
**- పాత మందు విక్రయాలతో .. మద్యం ప్రియుల నిరాశ**

**కోడుమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త ః**

ఎప్పుడెప్పుడా.. అంటూ ఎదరూ.. చూసిన మద్యం ప్రియులకు కోడుమూరులో ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైన మద్యం దుఖాణాలల్లో మద్యం ప్రియులకు కొత్త మందులు కనిపించలేదు.., అక్కడా.. మళ్లీ అవే పాత మద్యమే గాక ధరలు కూడా అవే ఉన్న వాటినే విక్రయించడంతో మద్యం ప్రియులు తీవ్ర నిరాశ చెందారు. బుధవారం కోడుమూరు ఎక్సైజ్ పరిధిలో ఏర్పాటు చేసిన 14 మద్యం దుఖాణాలకు నేడు కేవలం 7 దుఖాణాలే ప్రారంభం అయ్యాయి. ఇంకా మరో 7 దుఖాణాలు ఏర్పాటు కావాల్సి ఉంది. కోడుమూరు పట్టణంలో 4, గూడూరులో 1, వెల్దుర్తిలో 2 దుఖాణాలు ప్రారంభం అయ్యాయి. అయితే ప్రారంభమైన మద్యం దుఖాణాలల్లో ఇంకా జగన్



మందులనే విక్రయిస్తున్నారని, అంతే గాక ధరలు కూడా అధికంగా ఉన్న మందులనే విక్రయించడంతో మద్యం ప్రియుల నుంచి జోష్ కనిపించ లేదు. ఈ విషయంపై పలువురు మద్యం ప్రియులంతా తమకు ఇంకా పాత మందులనే ఇచ్చారు .. కొత్త మందులను ఎప్పుడిస్తారని ప్రైవేట్ మద్యం దుఖాణాల నిర్వహకులను ప్రశ్నిస్తున్నారు. వీటిపై నిర్వాహకులు ప్రియులకు ప్రభుత్వం నుంచి కొత్త మందులు వచ్చిన వెంటనే విక్రయిస్తామని చెప్పినా.. వారి మాటలపై ప్రియులకు సంతృప్తిని ఇవ్వలేక పోయ్యాయి. ఇది ఇలా ఉండగా ప్రారంభమైన కొత్త మద్యం దుఖాణాల దగ్గర మద్యం ప్రియులు ఉదయం నుంచే బారులు తీరినా దుఖాణాలల్లో వారికి నిచ్చిన మద్యం దొరకలేదు. అంతే గాక దుఖాణాల్లో మద్యం బ్రాండ్లతో కళకళ్లాడాల్సిన దుఖాణాలలో దగ్గర అరకొర బ్రాండ్ల తో ప్రియులకు ఉల్లాసం .. ఉత్సాహాలని ఇవ్వలేక పోవడం శోచనీయం. ఏది ఎమైన కూటమి ప్రభుత్వం రాకతో తమకు నాణ్యమైన మద్యంతో పాటు తగ్గిన ధరలకే విక్రయాలు ఉంటాయని ఆశించిన వారికి నేడు ప్రారంభమైన కొత్త మద్యం దుఖాణాలలో ఇంకా జగన్ మందు విక్రయాలే సాగడం గమనార్హం.

**దుఖాణాలల్లో ఎమ్మార్పీకే మద్యం విక్రయాలు ః**

కోడుమూరులో ప్రారంభమైన ప్రైవేట్ మద్యం దుఖాణాలల్లో మద్యం ప్రియులకు పాత మద్యంనే విక్రయించినా ధరలు మాత్రం ఎమ్మార్పీ రేట్లకు విక్రయిస్తున్నారు. ఇదే మాదిరిగానే కొత్త మందులు వచ్చిన రోజు కూడా ప్రైవేటు మద్యం వ్యాపారులు మద్యంను ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని స్థానిక మద్యం ప్రియులు కోరుతున్నారు.

## చిరుతను గుర్తించేందుకు ట్రాప్ కెమెరాల ఏర్పాటు

**మిడుతూరు, అక్టోబర్16, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మిడుతూరు సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ఆవరణలో చిరుతపులి సంచారం గుర్తించేందుకు డీఆర్ఓ తాహిర్ ట్రాక్ కెమెరాలను ఏర్పాటు చేశారు. గత మూడు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు కొందరు గుర్తించడంతో సమాఆచారం మేరకు సమ్మర్ స్టోరేజ్ ఆవరణలో రెండు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్బీఓ శ్రీనివాసులు, అటవీశాఖ సిబ్బంది వాసు, నాగరాజు, స్టోరేజ్ సిబ్బంది మధు పాల్గొన్నారు.



## ప్రతి పల్లెను అందంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

– గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం ; టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

**కౌతాళంరూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త;** ప్రతి పల్లెను అందంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గుడికంబాలి గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేపట్టారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పల్లెలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేశానికి వెన్నెముక పల్లెలు అని, అలాంటిది పల్లెటూర్లు బాగు పడినప్పడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే నేరుగా గ్రామానికి అధికారులు వచ్చి సమస్యలను గ్రామసభ ద్వారా తెలుసుకుని కొద్ది రోజుల్లోనే పరిష్కరించేలా పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ డబ్బబను దారి మళ్లించి గ్రామ పంచాయతీ వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. నేడు టీడీపీ హయాంలో గ్రామాల అభివృద్ధికి అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్తామన్ననరు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, చిన్న సిద్ధయ్య, సుబ్రహ్మణ్యారాజు, నాగేశ్వరావు, బీజేపీ నాయకులు హనుమంతు, జనసేన మండల నాయకులు రామాంజనేయులులు, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, గ్రామాల నాయకులు మల్లప్పగౌడ్, మాజీ సర్పంచ్ గుడిసిలి గోపాల్, రేనపం , దేవన్న, అంపయ్య, శ్రీనివాస్, రిషి, ఖాజా, హజరత్, మరేష్, రిషి, రమేష్, శరణ, కూటమి పార్టీ నాయకులు సిద్ధన్నగౌడ్, లక్కే గోవిందు, శివమూరిత , రోహిత్, అధికారులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం

**బనగానపల్లె, అక్టోబర్16, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం, నందివర్గం, పలుకూరు, రామకృష్ణాపురం, గోవిందిన్నె గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో బి.వి.రమణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి నూతన సీసీ రోడ్లకు, కల్వర్టు, డ్రైనేజీకి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పి.వి. కుమార్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందినప్పుడే ప్రగతి సాధ్యమన్నారు. అందుకోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో రోడ్లు, రవాణా మెరుగు పరిచేందుకు సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రోడ్ల పై ప్రయాణం చేస్తున్నప్పుడు నరకాన్ని చవిచూశారన్నారు. అలాగే ఎంపిడివో బి.వి.రమణ మాట్లాడుతూ నందవరం గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్లకు, నందివర్గం గ్రామంలో రూ.40లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీరోడ్డుకు, పలుకూరులోని బీసీ కాలనీలో రూ.20లక్షలతో చేపట్టే సీసీ రోడ్డుకు, రామకృష్ణాపురం బీసీ కాలనీలో కల్వర్టు, డ్రైన్, సీసీరోడ్లకు రూ.25లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు. ఈ కార్య క్రమం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి, గ్రామాల అభివృద్ధికి, గ్రామ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడానికి, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి ఉపాధి హామీ నిధులతో కార్యక్రమం ద్వారా గ్రామాల్లో కొంతమేర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. దీని వల్ల గ్రామాల్లో నీటి రవాణా, వ్యవసాయం వంటి రంగాల్లో మెరుగుదల ఉంటుందని తద్వారా గ్రామీణాభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామాల్లో ఆర్థికాభివృద్ధికి అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పి.వి.కుమార్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, వెంగన్న, సర్పంచ్ బి.లక్ష్మిదేవి, పంచాయతీ సెక్రటరీ మహేశ్వరయ్య, నందివర్గం గ్రామంలో ఉమామహేశ్వరరావు, శేషిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ గురుప్రసాద్, పలుకూరు గ్రామంలో టీడీపీ నాయకులు అంబాల రామకృష్ణారెడ్డి, వడ్డె శంకర్, ఈవో బాలాంజనేయులు, రామకృష్ణాపురం గ్రామంలో టీడీపీ నాయకులు శంకర్, కిరణ్, పంచాయతీ సెక్రటరీ మనోహర్‌రెడ్డి, ఎంపిటిసి కె.విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ రమణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఏపీవో రేష్మా, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ మగ్బుల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

– ఎస్ఐ బాలనరసింహులు

**హొళగుంద, అక్టోబర్16, ప్రభాతవార్త:** వేదావతి నంది నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బాలనరసింహులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలనరసింహులు మాట్లాడుతూ అరికెర గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి టిప్పర్‌లో వేదావతి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఎస్ఐ వేదావతి కాలువ వద్ద పట్టుకుని మైన్స్ అండ్ జియాలజీ కర్నూలు అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక, అక్రమ మద్యం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వదిలే ప్రసక్తిలేదని ఆయన అన్నారు. అనంతరం లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు.



## అక్రమ మద్యం బాటిల్స్ స్వాదీనము

**కోవెలకుంట్ల, అక్టోబరు 16,ప్రభాతవార్త :** మండల పరిదిలోని గుల్లదుర్తిలో అక్రమంగా మద్యము బాటిల్స్ అమ్ముతుండగా స్వాదీనము చేసుకున్నట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. గ్రామంలో కట్టెల మద్దిలేటి అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడని సమాచారము అతని ఇంటిపై దాడి చేసి అతని వద్దనుండి 10 అక్రమ మద్యం బాటిల్స్‌ను స్వాదీనము చేసుకుని అరెస్టు చేశామని యస్ఐ చెప్పారు.



## పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లెపండుగ..

:-కూటమి నియోజకవర్గ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి..

**కోసిగి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో చేస్తున్నపల్లెపండుగ మూడో రోజు కోసిగి మండలంలోని డి.బెళగల్, చిన్నభూంపల్లి, పెద్దభూంపల్లి, ఐరన్‌గల్, జంపాపురంగ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన పల్లెపండుగ కార్యక్రమంలో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిధిగాపాల్గొని వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు.. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన పల్లెపండుగ కార్యక్రమంలోరాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో వారి ఆలోచన విధానం ప్రపంచ రికార్డు బద్దలు కొట్టారని, ఎక్కడ ఎప్పుడు జరగని రీతిలో ఒకేసారి రాష్ట్ర వ్యాప్తంగా ఈపల్లెపండుగ ద్వారా రూ.4.500 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనుల కోసం ఖర్చు పెట్టడం అనేది పంచాయతీలు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రజలు మరువరానీ రోజుగా చెప్పుకుంటున్నారన్నారు.. ముఖ్యంగా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పూర్తిగా నిర్వీర్యం అయిన పంచాయతీ వ్యవస్థకు ఉపముఖ్యమంత్రి పునర్జీవం పోస్తున్నారని ఆగస్టు నెలలో ఒకేరోజు 13వేల గ్రామాల్లో గ్రామసభలు నిర వ్హించి ప్రపంచ రికార్డునుసాధించారని పేర్కొన్నారు..గ్రామ సభల నిర వ్హణ ద్వారా అధికారులతో కలిసి ప్రజలు స్థానిక సమస్యల గురించి చర్చించివాటిని ప్రణాళిక బద్దంగా పరిష్కారించుకునే వీలుంటుందని తెలిపారు.. పల్లెల నుండి వలసలు ఆగాలి అంటే గ్రామాలుసమగ్రాభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.. ఈ నేపథ్యంలో ప్రణాళికబద్దంగా ప్రాధాన్యత క్రమంలో మౌలికసదుపాయాల రూపకల్పన చేస్తున్నామన్నారు..ఇక నియోజకవర్గంలో కూటమి కార్యకర్తలు వర్గ విభజన లేకుండా ఐక్యమత్యంతో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు..అనంతరం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకుశంకుస్థాపనలు చేసారు.. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి, మాజీ జెడ్పిటిసి తోవిరామకృష్ణ,సీనియర్ నాయకులు వక్రాణి వెంకటేశ్వర్లు, కోసిగి పట్టణ అధ్యక్షులు చింతలగేని నర్సారెడ్డి, అరివిలి వీరేష్, ఉపాధి హామీ ఏపిడి, ఎంపీడీవో, ఈవోపిఆర్ఆర్‌డి, ఏపివో, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



## భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

**గోనెగం డ్ల అక్టోబరు 16 ప్రభాతవార్త**

మద్యం తాగేందుకు తనకు డబ్బులు ఇవ్వలేదని కట్టుకున్న భార్య కృష్ణవేణి(27) ని హత్య చేసిన భర్త పక్కీరప్పను అరెస్టు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపార్.ఆయన అందించిన సమాచారం మేరకు గత మూడు రోజుల క్రితం దసర కరిపండుగ రోజు మద్యం తాగేందుకు భర్త పక్కీరప్ప భార్య కృష్ణవేణిని డబ్బులు ఇవ్వాలని అడుగగా ఇవ్వక పోవడంతో అగ్రహించిన భర్త పక్కీరప్ప భార్య తలను రాతితో కొట్టి హత్య చేశారు.దీంతో మృతురాలి తండ్రి భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా బుధవారం సాయంత్రం కులుమాల,చిన్నమరివీడు గ్రామాల మధ్య ఉన్న నల్లపోచమ్మ గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని విచారించగా ఆయన పక్కీరప్ప అని తెలియడంతో పోలీసులు అరెస్టు చేసి ముద్దాయిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## పంటలపై తెగుళ్ల నివారణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

:-పొలం పిలుస్తోందిలో వ్యవసాయాధికారుల సూచనలు..

**కోసిగి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ పంటలపై సోకే తెగుళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకుని వాటి నివారణకుచర్యలు చేపట్టాలని జిల్వా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.. పొలం పిలుస్తోందికార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని సాతనూరు, అగసనూరు గ్రామాలలో మండల వ్యవసాయాధికారిరాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం అధికారివెంకటేశ ్వర్లు, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం అధికారి మౌనికలు పాల్గొని రైతులకు వివిధ పంటలపై సలహాలు, సూచనలుఇచ్చారు.. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ మిరపలో వచ్చే తెల్లదోమ, తామరపురుగులు నివారణకు ఎకరానికి20 వరకు నీలి, పసుపు రంగు అట్టాలను పెటుకోవాలన్నారు.. అలాగే రసం పీల్చే పురుగులు నివారణకు ఇతియోఫెన్,ప్రాక్సు, డయోఫెంతియోరాన్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.. అలాగే జిల్లావ్యవసాయాదికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్తిలో ఎక్కువగా భాస్వరం ఎరువులను వాడరాదని, అవసరమైన మేరకేఎరువులను వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏవో శశిధర్‌రెడ్డి, ఎపిఎంఐవోనాగరాజు, ఆయా గ్రామాల ఉద్యాన శాఖ సిబ్బంది, పశుసంవర్ధక, మత్స్యాశాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..




## రైతులు ఈ పంట నమోదులో అభ్యంతరాలను సరిచేసుకోండి

**ఆత్మకూరు,అక్టోబర్16,ప్రభాతవార్త:** ఈ పంట నమోదులో ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈనెల 18వతేదిలోపు రైతులు తెలియజేస్తే సరి చేస్తామని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్దన్‌రెడ్డి, బహుళ ప్రయోజనం విస్తరణ అధికారి ఎస్.రవిగౌడ్ పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని అర్బన్ రైతు సేవ కేంద్రం నందు ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు చేసిన యెక్క జాబితాను సామాజిక తనీఖీ కొరకు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు ద్వారా సున్న వడ్డీ రుణాలు, పంట మద్దతు ధర కొనుగోలు, పంటల భీమా, పంట నష్ట పరిహారం పొందాలంటే ఈ పంట తప్పని సరిగా నమోదై ఉండాలని తెలిపారు. రైతులందరు మీ వివరాలలో ఏమైన అభ్యంతరాలు ఉంటే వ్యవసాయ కార్యాలయంలో తెలియస్తే సరిచేసి ఈనెల 18వతేదిన తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు తపాలా అశ్రప్‌అలి, కృషి పండ్ల తోట అధ్యక్షుడు భైరాపురం మహెబుబ్‌బాషా, మోమిన్ మునీర్‌బాష, రైతులు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన కర్నూలు ప్రభుత్వాసుపత్రి హెడ్ నర్స్ ఎం లీలా

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** అక్టోబర్ నెల 21న జరగనున్న ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా చివరిరోజు అయిన బుధవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న హెడ్ సిస్టర్ మండల లీలా ప్రసిడెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే జి శాంతి భవానీ పిహెచ్ఎంపి గవర్నమెంట్ కళాశాల అఫ్ నర్సింగ్ కర్నూలు వైస్ ప్రసిడెంట్‌గా, సెక్రెటరీగా కర్నూలు ప్రభుత్వం సర్వజన వైద్యశాల బండారి మెయిల్ నర్స్ మరియు ట్రెజరర్ లక్ష్మీ నరసమ్మ గొనెగండ్ల హెడ్ నర్సు నామినేషన్ దాఖలు చేశారు.



## సచివాలయం -3లో రగడ

**అవుకు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మూడవ సచివాలయం నందు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై పట్టణంలోని వ్యక్తి అగ్రహం వ్యక్తం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకాకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుపుతున్నారు. గతంలో కూడ ఆయనకు మెమో ఇచ్చిన కూడ తన తీరు మార్చుకోవడం లేదని పలువురు తెలియజేస్తున్నారు. పట్టణంలో ఒక వ్యక్తికి క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం దాదాపు మూడు నెలల సమయం తీసుకున్నాడని అదేవిధంగా గతంలో రూ.500లు డబ్బులు వసూలు చేశాడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు సమయపాలన పాటించకుండా వారికి తీరికవేళల్లో వచ్చి ముఖం చూపిస్తు వెళ్లిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఉద్యోగులు బదిలీలు కావడంతో వీరు అడిందే ఆటగా, పాటిందే పాటగా విధులను నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. సచివాలయాలు వచ్చాక గ్రామంలోనే తమకు పనులు సులభంగా పూర్తి అవుతాయని అనుకున్నామని నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు సచివాలయ ఉద్యోగుల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సచివాలయం ద్వారా సక్రమంగా ప్రజల పనులు పూర్తి అయ్యేవిధంగా దృష్టిసారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై సచివాలయ-3 పంచాయితీ సె క్రెటరికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీంతో ఈఓ హారిని ప్రభాతవార్త వివరణ కోరగా నేను వచ్చి రెండు మూడు రోజులు మాత్రమే అయింది. నాకు విషయం తెలియదని ఆయన తెలిపారు.




## బొమ్మన రమాకాంత్‌రెడ్డిని పరామర్శించిన కోట్ల రాఘవేంద్రరెడ్డి



**వెల్దుర్తి,అక్టోబర్16,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి ఈనెల15న అకాల మరణం చెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి తనయుడు యువనాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి బుధవారం వెల్దుర్తికి చేరుకొని శివశంకర్‌రెడ్డి తనయుడు వెల్దుర్తి మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు.తమ కుటుంబం ఎళ్లవేలలా అండా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,రామచంద్రనాయుడు,చిన్నగోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులపై ట్రూ ఆప్ చార్జీలు రద్దు చేయాలి

**ఆత్మకూరు, అక్టోబర్16, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగ దారులపై ఇంధన సర్దుబాటు ట్రూప్ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని ఈనెల 18వతేదిన విద్యుత్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రణదీర్‌లు పిలుపు నిచ్చారు. బుదవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచిందని బాదుడే బాదుడు పేరుతో ప్రతిపక్షంలో ఉండగా టిడిపి విమర్శించిందన్నారు. వైఎస్ జగన్ బాదుడు పోయి ఇప్పుడు కూటమి ఉమ్మడిగా బాదుడు మొదలు పెట్టిందని వారు విమర్శించారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు పేరుతో రూ.20కోట్లు బారాన్ని ప్రజలపై వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయంలో మోపిన చార్జీలను ఉపసంహరించుకుంటూ రెగ్యులేటర్ కమీషనర్‌కు తెలియజేయాలని వారు కోరారు. విద్యుత్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎన్.మంజుల, ఎ.సురేంద్ర, సద్దాం హుసేన్, జి.నాగేశ్వరరావు, లక్ష్మిదేవి, వీరన్న, శివకుమార్, అంబయ్య, గణపతి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

**ఆదోనిలీగల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త;** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెలవుదినంగా ప్రకటించాలని బోయ (వాల్మీకి) హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు (బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు) దస్తగిరినాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుంచి కూడా వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం ప్రకటించాలని, అప్పటి నుంచి కూడా అడుగుతూనే ఉన్నామన్నారు. కానీ ఇంతవరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా మా వాల్మీకి మహర్షి పండగను సెలవు దినంగా ప్రకటించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఇప్పుడున్న ప్రభుత్వం రాష్ట్ర పండగ జరుపుకోవాలని ఆదేశాలు ఇవ్వడాన్ని ఆస్వాదిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి వాల్మీకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గవర్నమెంట్ ఆర్డినెన్స్ పాస్ చేసి ప్రోటోకాల్ లెటర్స్ పంపిస్తున్నారని, అలా కాకుండా గతంలో మాదిరి ఇన్విటేషన్ కార్డుల ద్వారా తెలియజేయాలని కోరారు.

## కార్తిక మాసంలో భక్తుల రద్దికి అణుగుణంగా అన్నప్రసాదం జరగాలి

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో కార్తిక మాసంలో భక్తుల రద్దికి అనుగుణంగా అన్నప్రసాద వితరణకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబందిత విభాగం అధికారులను శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్దిరాజు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు దేవస్థానం అన్నప్రసాద వితరణ విభాగాన్ని అకస్మికంగా పరిశీలించారు. ఈక్రమంలోనే అన్నప్రసాదలను స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముచ్చటించి, వారి అబిప్రాయాలను తెలుసుకున్నారు. అదే విదంగా వండిన వంటకాలను పరిశీలించారు. ఈఓ మాట్లడుతూ రోజువారిగా ఉపయేగించే కూరగాయలన్నీ తాజాగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటశాల, బోజనాశాల, అన్నప్రసాద ప్రాంగణంతా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. అన్నప్రసాదంకు వచ్చే భక్తులతో మరా హృదపూర్వకంగా మెలగాలని, సమయపాలన పాటించాలని, అదిక సమయం వేచిఉండకుండా ఉండే విధంగా తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.



## పంచాయతీ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ

**మద్దికెర, అక్టోబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో పంచాయతీ కార్యాలయం నందు పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ బండారు సుహాసిని, పిఎస్ శివకుమార్‌లు బుధవారం వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. సిబ్బందిని గుర్తించే విధంగా అందరికి ఒకే రంగు గల వస్త్రాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు, పిఎస్ సలహాదారుడు బండారు అంజి తదితరులున్నారు.



## నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు బుదువారంనాడు అనకాపల్లి వాస్తవ్యులు ఎస్.చంద్రమౌళి కుటుంబ సభ్యులు రూ.1,00,011/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## పీకలబెట్టలో పొలం పిలుస్తుంది..!

:- పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**పెద్దకడుబూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో బుధవారం మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో రైతులు హాజరయ్యారు. అనంతరం రైతులతో కలిసి పత్తి, వేరుశనగ, మిరప తదితర పంటలను పరిశీలించారు. వ్యవసాయ సాగులో రైతులు పాటించవలసిన పద్ధతులు అలాగే పంటలను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పత్తిని పరిశీలించి పత్తిలో తేమ శాతం ఉండకుండ మార్కెట్‌కు తీసుకెళ్తే మంచి ధర వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్కేటింగ్ పోటీల్లో మేటిగా నిలవాలి

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** కర్నూలు స్పోర్ట్స్...స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించే రోలర్ స్కేటింగ్ పోటీలో కర్నూలు జిల్లాకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి గిద్దయ్య అభిప్రాయపడ్డారు. స్థానిక సో ర్ట్స్ అథారిటి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్కూల్ గేమ్స్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల పేర్లను వారు ప్రకటించారు. ఈసందర ్బంగా క్రీడాకారులను అబినందించారు. అక్టోబరు 18 నుండి కాకినాడలో రాజాస్ ట్యాంక్ లోని వైయస్ఆర్ స్కేటింగ్ రింక్‌లో నిర్వహించే 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి గిద్దయ్య, జిల్లా రోలర్ స్కేటింగ్ ఉపాధ్యక్షులు పి సునీల్ కుమార్, స్కేటింగ్ సంయుక్త కార్యదర్శి పునీత చౌదరి, కోశాధికారి అబుబాకార్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన వారు అండర్ 11లో సోయాల నింజిష, మాన్విశ్రీ, హ్రితికరెడ్డి, బాలురలో శ్రీతీక్ చౌదరి, ప్రిన్స్ లియో, హితాక్ష్, అండర్ 14లో సాహితీ, ఇక్షితరెడ్డి, బాలురులో జయంత్‌రెడ్డి, మొహమ్మద్ రయాన్, అండర్ 17లో శ్యాముల్ రెనాల్డ్



## పల్లెపండుగ..పంచాయతీ వారోత్సవాలు..!

**పెద్దకడుబూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలో హనుమాపురం, రాగిమాన్‌దొడ్డి, పెద్దకడుబూరు గ్రామాల్లో బుధవారం పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. మండల అధికారులు, అధికార టిడిపి పార్టీ నాయకులు, సర్పంచ్‌లు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్నలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం రూ.4500కోట్ల నిధులను విడుదల చేసిందని ఈ నిధులతో గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండ సిసిరోడ్లు, డ్రైనేజీలను వేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాముడు, తహాశీల్దార్ శ్రీనాథ్, ఏపిఎం శ్రీనివాసులు, పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, హనుమాపురం సర్పంచ్ ఇందిరమ్మ, పెద్దకడుబూరు సర్పంచ్ రామాంజనేయులు, ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త**

పౌర్ణమి ఘడియలు సాయంకాలం తరువాత రావడంతో శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త :**

సాయంకాలం తరువాత పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# దేగులపాడులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట..

- ముఖ్యఅతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పూజలు



**చిప్పగిరి, అక్టోబరు 16, ప్రభాతవార్త** మండలంలోని దేగులపాడు గ్రామంలో వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట బుధవారం నిర్వహించారు. వాల్మీకి మహర్షి కమిటీ ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ నీలకంత అధ్యక్షతన గ్రామస్తులు అందరితో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని వేద పండితులు బెల్డోన రామనాథ శాస్త్రి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎంపిపి జూటూరు హేమలత,మారయ్య,తదితర వాల్మీకి నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తదితర అంశాలను గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో వాల్మీకులు నడిచి ఉన్నత రాజకీయ రంగప్రవేశం చేయాలని కోరారు. నేడు ఆలూరు నియోజకవర్గం నుండి వాల్మీకి అభ్యర్థిగా తాను ఎమ్మెల్యేగా బరిలో నిలబడి గెలుపొందినందుకు వాల్మీకులందరు తనకు కలసికట్టుగా ఓటు వేసి వాల్మీకి అభ్యర్థిని గెలిపించినందుకు గర్వకారణంగా ఉందని తెలిపారు. మునుముందుకు వాల్మీకులంతా ఐక్యమత్యంతో అనేక పదవులను అవలంభించాలని ఆకాంక్షించారు. మారుమూల దేగులపాడు గ్రామంలో గ్రామస్తులు చైతన్యవంతులై వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారంటే సంతోషంగా ఉందన్నారు. తన సొంత మండలంలో వాల్మీకి మహర్షి విగ్రహాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని అందరు కలిసి ఐకమత్యంతో ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాల్మీకి మహర్షికి ఎమ్మెల్యే విరుపాక్షి ప్రత్యేక పూజలను నిర్వహించి వేదపండితుల ద్వారా ప్రత్యేక ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్య,మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున,లాలూస్వామి, లింగన్న, ఓబ్లెయా, నాగిరెడ్డి,చాకిబండ సర్పంచ్ ఓబులపతి, జూటూరు ధనుంజయ, జూటూరు నారాయణ స్వామి,శివ,దయ్యాల అలంకార్, జూటూరు నరేంద్ర,ఏరూరు సర్పంచ్ భర్త సేనాపతి,వాల్మీకి మహర్షి కమిటీ సభ్యులు,గ్రామస్తులు,అభిమానులు పాల్గొన్నారు.

## కోటపాడు గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, అక్టోబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం మండల అధికారులు మరియు గ్రామ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.5లక్షలతో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు ఎం.వి.శివరామిరెడ్డి, సూరి, వెంకటేష్, గైని ఓబులేసు, మాదిగ నరసింహుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది



**చిప్పగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అల్లాబకాష్ ఆద్వర్యంలో బుధవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని,మండల కన్వీనర్ దేగులపాడు మారయ్యను శాలువా,పూలమాలతో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా నూతనంగా చిప్పగిరికి వచ్చిన ఎంపిడిఓ అల్లాబకాష్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు,ఈఓపిఆర్‌డి బాలన్న,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,శ్రీరాములు,పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు చేసి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఉప సర్పంచ్ పెద్దపెద్దయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు మల్లికార్జున,లోకనాథ్,నాని,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## జి వీరాపురంలో పల్లె పండుగ



**కొత్తపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని జి వీరాపురం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమాన్ని ఎంపీడిఓ మేరి బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు సర్పంచ్ బోరస్వతి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మూడు కాలనీలకు సీసీ రోడ్లను నిరి ్మంచేందుకు భూమి పూజ చేశామన్నారు. ఈరోడ్ల నిర్మాణాలకు సుమారు రూ.12 లక్షలు ఖర్చుచేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చేసేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ మద్దిలేటి, ఏపీఎం పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి చాందిని, టిడిపి నాయకులు కర్నె శివారెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

: దస్తగిరిస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**దేవనకొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త :** మండలంలోని బి సెంటర్ గ్రామంలో వెలసిన దస్తగిరి స్వామి ఉరుసు బుధవారం ఘనంగా జరిగింది. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఉరుసు ఉత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నేడు జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు,ఎల్‌కె శ్రీనివాసులు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్తః** భారీ వర్ష సూచనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం తహాశీల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె బుధవారం శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లె దారిలో ఎద్దులేరు వాగు ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందికి సూచించారు, ఈకార్యక్రమంలో శివపురం బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులు ప్రారంభం..

:- పాత ధరలకే మద్యం విక్రయించడంతో మందుబాబులు అసంతృప్తి




**ఆదోని అర్బన్,అక్టోబరు 16,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి పాత పద్దతిలోనే లకీ ్డిప్ ద్వారా పలువురు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. లక్కీడ్రిప్‌లో పేర్లు వచ్చిన వారికి మద్యం దుకాణాలను ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం మద్యం దుకాణాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. అయితే నూతన మద్యం పాలసీ ద్వారా మద్యం రేట్లు భారీగా తగ్గుతాయని సోషల్ మాద్యమాలలో విపరీతంగా ప్రచారం కావడంతో మందుబాబులు ధరలు తగ్గుతాయని ఆశించారు. కానీ గతంలో మాదిరిగానే చీప్ లిక్కర్ మినహాయించి మిగతా మద్యం ధరలు తగ్గకపోవడంతో మందుబాబులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారుమాత్రం ఆనందంగా ఉంటే మందుబాబు మాత్రం మద్యం ధరలు తగ్గలేదని నిరుత్సాహపడుతున్నారు. మరి ఇది ఇలాగే కొనసాగుతుందా..లేక ధరలు తగ్గిస్తారా..అనేది వేచిచూడాలి..!

## ప్రజా ప్రతినిధులు గ్రామాల్ల అభివృద్ధికి కృషి చేయాలి ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, అక్టోబర్16, ప్రభాతవార్త;** ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని చింతకుంట గ్రామంలో పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ల్యోంగా ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రబుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులతో సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్లాని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరించాలని ఆమె సర్పంచులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్షయం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సద్దాంహుసేన్, మాజీ ఎంపీటీసీ ఉమాకాంత్‌స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

**చాగలమర్రి,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికి పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లుగా ఎం.పి.డి.ఓ.మంజులవాణి తెలిపారు. బుధవారం మండలంలోని ముత్యాలపాడు, తోడెండ్లపల్లె ,చక్రవర్తులపల్లె గ్రామాల్లో రూ.58 లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణపు పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, ప్రదీప్,టిడిపి నాయకులు ఇండ్ల లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి, నరసింహ్మారెడ్డి, నరసింహ్మారెడ్డి, హుస్సేన్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, శేషారెడ్డి, అంకాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాలు ప్రారంభం

**దేవనకొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త :** మండలంలోని తెర్నేకల్,దేవనకొండ గ్రామాల్లో ఎన్‌డిఏ కూటమి నాయకుల ఆద్వర్యంలో నూతన మద్యం దుకాణాలను పండితుల మంత్రోచ్చరణల మధ్య బుధవారం ప్రారంభించారు. లాటరీ పద్దతిలో మండల కేంద్రమైన దేవనకొండలో 91వ వారాహి మద్యం షాపును కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వెంకటప్పనాయుడు కోడలు రమ,కప్పట్రాళ్ల సర్పంచ్ చెన్నమనాయుడు,సర్ధార్ పాపరాయుడు,రమేష్‌నాయుడు,92వ మద్యం దుకాణంను పలుకుర బండ గ్రామానికి చెందిన బోయ మల్లేష్ దక్కించుకున్నారు. టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, వెలమకూరు సర్పంచ్ భాస్కర్ ఆద్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు ఈదుల దేవరబండ సుభాన్,ఎంపిటిసి తిమ్మప్ప,వెంకటస్వామిగౌడ్, రామారావునాయుడు, రాజశేఖర్‌గౌడ్,మల్లికార్జునగౌడ్,రాజగోపాల్‌గౌడ్,పి కోటకొండ మల్లెపల్లి రంగడు,వీరేష్,చిట్యాల రామాంజనేయులు,ముని పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ; పత్తికొండ ఆర్డీఓ

**హాలహర్వి, అక్టోబర్16, ప్రభాతవార్త;** కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బాపురం గ్రామంలో ఆయన పర్యటించారు. కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నష్టంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి తమకు సమాచారం అందించాలని ఆదేశించారు. వర్షాలు ఇంకా రెండు రోజులపాటు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాలు కురిసే సమయంలో ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. అనంతరం సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈయన వెంట తహసీల్దార్ నజిమాభాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, ఈరప్ప, లింగన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి

**చాగలమర్రి,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** వాతావరణ శాఖల హెచ్చరికలతో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడడే అవకాశం ఉండడంతో అందరు అప్రమత్తంగా ఉండాలని ఎం.పి.డి.ఓ.మంజులవాణి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కలుగొట్లపల్లె గ్రామ సమీపంలోని వక్కిలేరు, భవనాసి వాగులను ఆమె పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని కాబట్టి ఎవరు నీటి ప్రవామాల వద్దకు వెళ్ళవద్దని, అలాగే పాత మట్టి మిద్దెలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ విషయమై గ్రామాలలో దండోరా వేయించాలని పంచాయితీ కార్యదర్శిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు వేంకటేశ్వర్లు, ఫిరోజ్ పాల్గొన్నారు.

## పల్లెపండుగ ద్వారా పల్లెలు అభివృద్ధికి శ్రీకారం

:- రూ.60లక్షల సిసిరోడ్లకు భూమిపూజ

**చిప్పగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో పల్లెపండుగ ద్వారా పల్లెలు అభివృద్ధి చెందుతాయని గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు,ఎంపిటిసి ఎల్లంకి రజిని,కూటమి నాయకులు జనార్ధన స్వామి,పోతురాజుల రాముడు,చిరంజీవి,క్లింటన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో సర్పంచ్ దాసరి గోవిందరాజులు అధ్యక్షతన ఎంపిడిఓ అల్లాబకాష్ ఆద్వర్యంలో పల్లెపండుగ కార యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో రూ.60లక్షలతో సిసిరోడ్లు నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ అల్లాబకాష్,తహాశీల్దార్ ఇజాజ్ అహ్మద్,ఏపిఓ జుబేర్ అహ్మద్‌తో కలిసి పనుల ప్రదేశంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో పనులు అభివృద్ధి చెందుతాయని చెప్పడానికి ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్,రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప,టెక్నికల్ అసిస్టెంట్ మారుతి,ఫీల్డ్ అసిస్టెంట్ రాఘవేంద్ర,పురుషోత్తం,అశోక్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాల్మీకి మహర్షి శోభాయాత్ర

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో నేడు శ్రీవాల్మీకి మహర్షి శోభయాత్ర కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించాదలిచాం. బళ్లారి చౌరస్తా నుండి స్థానిక గౌరిగోపాల్ హాస్పిటల్ దగ్గర ఉన్న వాల్మీకి సర్కిల్ వరకు శోభయాత్రగా వెళ్లాని నిర్ణయించడమైంది. ప్రతిఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా శ్రీవాల్మీకి మహర్షి శోభయాత్ర కమిటీ తరుపున ఆహ్వానిస్తున్నామని కుంపటి కృష్ణయ్య, కట్టెల రామాంజనేయులు, చింతమాను రాజు, రామనాయుడు, ఆశోక్, ప్రవీణ్, మణి మరియు వాల్మీకి కుల బంధువులు తెలిపారు. సమయం సాయంత్రం 5 గంటలకు స్థలం బళ్లారి చౌరస్తా నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు 9491121022, 9908360629 సంప్రదించాలి

## పంట నమోదు తప్పులు సవరణకు చివరి అవకాశం

-ఏవో పవన్ కుమార్



**వెలుగోడు, అక్టోబర్ 16, ప్రభాతవార్తః** మండలంలోని బోయరేవుల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో పవన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంట వివరాలు రైతు సేవా కేంద్రంలో ముసాయిదా జాబితా ప్రదర్శించడమైంది. పంట నందు ఏవైనా తప్పులు సవరణలు చేసుకోవడానికి ఇది చివరి అవకాశమని రైతులకు తెలిపారు. అలాగే రాబోయే రెండు రోజులు అల్పపీడన ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మొక్కజొన్న పంట కోతదశలో ఉంది.ఈసమయంలో కోతను వర్షాలు తగ్గేవరకు వాయిదా వేయాలన్నారు. పంట కోత జరిగివుంటే వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టాతో ఎత్తైన ప్రదేశంలో కప్పి ఉంచాలి. లేదా పచ్చి కట్టె నూర్పిడిచేసే యంత్రాల ద్వారా పంట నూర్పిడి చేయాలి. పత్తి పంట కోత దశలో ఉంది కాబ్బట్టి వర్షానికి తడవకుండా పత్తి తీసివేయాలి. అదేవిధంగా పండించిన ఉత్పత్తులను సురక్షితమైన స్థలంలో ఉంచాలి మరియు ఉత్పత్తులను యాంత్రికంగా అరబెట్టాలి. నీరు నిలబడి వున్న పంట పొలాల్లో పొలం నుండి అదనపు నీటిని తీసివేసి మొక్కజొన్న, మినుము, మిరప, కూరగాయలు మరియు పండ్ల మొక్కలను యాంత్రిక మద్దతు చేయడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చు. నష్టపోయిన పంటలను వేగంగా కోలుకోవడానికి మరియు నష్టాన్ని తగ్గించుకోవడానికి పైపాటుగా ఎరువులను పిచికారి చేయవలెను. అధిక నీటి నిల్వ ఉండడం వల్ల పంటలు సూక్ష్మపోషక లోపాలను చూపుతాయి. వర్షం అగిన వెంటనే సూపర్ పోషకాలు ఎరువులను పంటలపై పిచికారి చేసుకోవాలని, ఏవో పవన్ తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్పత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మోహబూబ్, కృష్ణస్వామి, నాగేంద్ర పలువురు రైతులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతోనే గ్రామాల అభివృద్ధి

**పాములపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్తః** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. గురువారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పాములపాడులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.27 లక్షల నిధులతో రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ, పంచాయితీరాజ్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు భూమా రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండండి

:- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ చౌదరి

**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త :** తుఫాను పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ చౌదరి అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్,రెవెన్యూ,మున్సిపల్,అగ్నిమాపక అధికారులను కోరారు. ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పాత మట్టి మిద్దెలు,కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లలో ఎవ్వరు కూడ నివాసం ఉండవద్దని పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

:-టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి

సూగూరు(మంత్రాలయం),అక్టోబర్ 16,ప్రభాతవార్త:రాష్ట్రంలోని గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని సూగూరు,చెట్నహళ్ళి,పరమాన్‌దొడ్డి,సింగరాజనహళ్ళి గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన సిసిరోడ్లకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంగ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. అధికారులు సిసిరోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్మించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కావున గ్రామాల్లోఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తెలపాలన్నారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు విజయభారతి,మధుసుదన్‌రెడ్డి నాయకులు భాస్కర్‌రెడ్డి, వీరనాగప్ప,గోపాల్,శంకరప్ప,శేఖర్,ఇశ్రాయేలు నాగేష్,గోపాల్‌రెడ్డి,చావడి వెంకటేష్, లక్ష్మయ్య, గంగన్న,జగన్నాథ్,ప్రకాష్,గోపాల్ ఎంపిడిఓ శోభారాణి,పిఆర్ఏఈ మల్లయ్య,ఏపిఓ తిమ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## 17న వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జయప్రదం చేయండి



**నందికొట్కూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17న వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం వాల్మీకి సంఘం నాయకులు గుజ్జుల గౌరీశ్వరనాయుడు పిలుపు నిచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలాగే వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని వాల్మీకులు ఎంతో కాలంగా కోరుతుండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, మంత్రుల నేతృత్వంలో జరిగేందుకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 17న స్తానిక ప్రాథమిక పాఠశాల (కోట) నందు అత్యంత వైభవంగా జరిగే వాల్మీకి మహర్షి వేడుకలను పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విజయ్ శేఖర్, పసుల శ్రీనివాసునాయుడు, పుల్లయ్య, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు



**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు బుధవారం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు దేవరగట్టు నుండి నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్బంగా శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు దేవరగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి నెరణికి గ్రామానికి పల్లకి,శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులను చేర్చారు. సాయంత్రం నెరణికి గ్రామంలో ప్రజలందరు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట,దేవరగట్టు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పంటలపై వాతావరణ ప్రభావం ఉంటుంది

**కల్లుదేవకుంట(మంత్రాలయం),అక్టోబర్ 16,ప్రభాతవార్త:**

ప్రస్తుతం రైతులు సాగుచేసిన పంటలపై వాతవరణ ప్రభావం తప్పకుండా ఉంటుందని జిల్లా జలవనరుల కేంద్రం ఏడిఏ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు.ముఖ్యంగా పత్తిపంట రైతులతో మాట్లాడారు.ప్రస్తుతం వర ్షం కురుస్తుండడంతో పత్తిపంటకు తీవ్రనష్టం వస్తుందని రైతులు అధికారుల దృష్టికి తెలిపారు.పత్తినానడం వలన తూకం తగ్గిపోతుందని తద్వారా పత్తిధర అశించిన స్థాయిలో రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.పత్తికి ఎర్రతెగులు సోకే అవకాశం ఉందన్నారు.అధికారులు తెలియజేసే క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తే ఎర్రతెగులును నివారించవచ్చన్నారు.అనంతరం మాలపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓలు శశిధర్‌రెడ్డి,జీరా గణేష్,ఎంపిఈఓ రాజేశ్వరి,విఏఏ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోడుమూరులో వాల్మీకీ జయంతి వేడుకలు

**కోడుమూరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త :** బోయల మూల వీరాట్, శ్రీ సీతారాముల కథను రచించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను కోడుమూరులో గురువారం ఘనంగా నిర్వహించేందుకు స్థానిక వాల్మీకులు సన్నాహాలు చేస్తున్నారు. స్థానిక శ్రీ వాల్మీకి విగ్రహం దగ్గర ఈ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నట్లు వాల్మీకి విగ్రహ కమిటి సభ్యులు తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకొని గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నారు. ఉదయం మహిళలకు ర ంగవల్లుల పోటీలు,స్లోసైకిల్,గోనెసంచులతో పరిగెత్తే పోటీలను నిర్వహించేందుకు సర్వం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా ఆదోని బిజెపి శాసన సభ్యులు పార్థసారధీ,కర్నూలు నగర మేయర్ బివై రామయ్యతో పాటు పలువురు సీనియర్ రాజకీయ నేతలు హాజరవుతున్నారని వాల్మీకి సంఘం నాయకులు బలరామ్ తెలిపారు. ఈ వేడుకలకు వాల్మీకులంతా పెద్ద ఎత్తున తరలొచ్చి వేడుకలను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING

E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF JUTE SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS. The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is 06.11.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M. The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 2(01)/Jute/Kh-24/NSC:
HYD/24-25 (A BRITTO)
DATED: 16.10.2024 REGIONAL MANAGER

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING

E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS. The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is 06.11.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M. The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 2(01)/G. Nut/Kh-24/NSC:
HYD/24-25 (A BRITTO)
DATED: 16.10.2024 REGIONAL MANAGER

# విజయా డైరీలో.. మామా కోడళ్ల సవాల్

**: కుర్చిలో ఎలా కూర్చుంటావు**
**: మా కుర్చిల్లో మీరు కూర్చోవడం లేదా?**
**: బెదిరిస్తున్నావా..? నేను ఎవరో తెలియాదా..?**



**నంద్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**
విజయా పాలడైరీలోకి అళ్లగడ్డ ఎ యల్ఎ భూమా అఖిలప్రియ ఎంట్రీ ఇవ్వడం అక్కడ అంతా షాక్ కాగా.. చైర్మన్ కుర్చిలో కూర్చోవడంతో.. అక్కడి నుండి పోన్ రావముడం మామ కోడళ మద్య సవాల్ ప్రతిసవాల్ పర్వం చోటు చేసుకుంది.వివరాలోకి వెళ్లితే అళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ ఉన్నటుండి నంద్యాల విజయా డైరీలోకి ఎంట్రీ ఇచ్చారు దీనితో అక్కడున్న సిబ్బంది ఇతరులు అవాక్ అయ్యారు. అయితే అక్కడున్న ప్రదాన అదికారి అమెను మర్యాద పూర్వకముగా చైర్మన్ కుర్చిలో కూర్చోబెట్టారు,ఇంతలో చైర్మన్ నుండి అమెకు పోన్ రావడముతో ఇద్దరి మద్య కాసేపు సవాల్ ప్రతి సవాల్ లాంటి మాటు చోటు చేసుకోగా అక్కడున్న సిబ్బంది నివ్వెర పోయారు. చైర్మన్ కుర్చిలో ఎలా కూర్చుంటావు అనే మాట అక్కడి నుండి వచ్చేందో ఏమో కాని కేసు పెట్టుకుంటావా? రిటన్ పూర్వకముగా వ్రాసి ఇవ్వవాలని అన్నారు. అలాగే బెదిరిస్తున్నావా, అలాగేచైర్మన్‌గా మాట్లాడుతున్నావా? మామగా మాట్లాడుతున్నావా? మామ అయితే ఇన్ని మాటలు ఎందుకు చైర్మన్‌గా మాట్లాడుతున్నావని ఇద్దరి మద్యన వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. మీ ప్రభుత్వం లేక పోయిన ఇంకా జగన్ పోటో ఎందుకు ఉందని చంద్రబాబు నాయుడు పోటో ఎందుకు పెట్టలేదని అసకి_కర చర్చ జరిగింది.దీనితో వెంటనే పోటో తెప్పించి అక్కడుంచారు. అనంతరము అక్కడున్న నాటి స్వర్గీయ యన్‌టిఅర్ శిలాపలకను తొలగించి డ్రైనేజిలో పడవేయడ ముపై అక్కడున్న సిబ్బందిపై నిప్పులు కక్కారు. శిలాపలకను తెప్పించి పాలాబిషేకము చేయిం చారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ విజ యా డైరీలో నీటికాలువలో పడేసిన మాజీ సియం యన్‌టిఅర్ శిలాపలకను యండి, చైర్మన్ పట్టించుకోలేదని అన్నారు. చనిపోయిన మాజీ సియంయ రామారావు శిలాపలకాన్ని ఇలా కాలువలో పడేయడము రాష్ట్ర ఎవరు కూడా సాహించారు. గతీ ప్రభుత్వంలోరామారావు పేరు ఎక్కడ లేకుండా చేయాలని మీరకు చేయడము జరిగింది అందుకే ప్రజలు గుర్తు పెట్టుకుని మీకు బుద్ది చెప్పారు.ఎవ్వరు అయితే విజయడైరీ శిలాపలకను పగులగోట్టి కాలువలో పడేవారోవారిని అయితే మేము మా పార్టి వాల్లు వదిలే సమస్యలేదిన హెచ్చరించారు. విజయ డైరీలో పార్టిలకతీతముగా చాలామంది పనులు చేస్తున్నారని గతంలో ముఖ్యంత్రిగా ఉన్నవాళ్ల ఎవరు కూడా ఇలాంటి పనులు చేయలేదు ప్రోత్సహించలేదు.కాని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎవరు ఏం చేయలేరులే ఏం పట్టించుకోరులే అని చెప్పి సెంటిమెంట్‌గా ఉన్న చనిపోయిన రామారావు శిలాపలకను కాలువలో పడేడము అనేది చాలా బాదకరము విషయం తెలిసిన వెంటనే ఇక్కడికి వచ్చి యండిలో మాట్లాడి అపాలజీ చెప్పించి మరి రామారావు శిలాలపలకానికి పాలిబషేకము చెయించి అక్కడ పెట్టించడము జరిగిందన్నారు. అనంతరము యండి అఫీసుకు రావడము జరిగింది యండి అఫీసులోల పోటో కాల్ ప్రకారము సియం నారాచంద్రబాబునాయుడు మంత్రి అచ్చంనాయుడు పోటోలేకుండా మాజీ సియంల పోటోలు ఉన్నాయి అలాగే గుంగుల్లో పోటోలు ఉన్నాయి ఏమిన అడిగిప ప్రభుత్వంకు సంబంధము లేదు అంటున్నారు. ప్రభుత్వానికి సంబందము లేకుంటే మాజీ సియం రామారావు శిలాపలక ఎందుకు ఉంటుంది ప్రవేటు సంస్థలల్లో ఇవన్నీ పెట్టుకుంటారా ఇది గవర్నమెంటు కిందకి వస్తుంది కాబట్టి రామారావు శిలాపలక ఇక్కడ ఉంది.ఇంకరా యండి అఫీసులో సియంయ జగన్‌మోహన్‌రెడ్డి అని పోటోకింద పెట్టుకుని ఉన్నారు మీరు ఇంకా బ్రమలోనే ఉన్నట్లున్నారు. మేము మంత్రులం మేముముఖ్యమంత్రులం మేము ఎమ్మెయల్‌ఎను అనుకొని పిచ్చిలో ఉన్నారు హప్పటల్లఓ ఎ్కడ చూపించుకోవాలో తెలియకుండా మెంటల్ హస్పటల్లఓ నేనే జాయిన చెపిస్తా అన్నారు. నంద్యాల జిల్లాలో ఇంకా మెంటల వాళ్ల ఎక్కువగా ఉన్నారు. చైర్‌లో రూర్చుంటే ప్రస్టేషన్‌గా ఫీల అయి పోన్ చేసి మరీ బెదిరిస్తున్నారు.నువ్వు ఎవరిని బెదిరిస్తున్నావో ఎందుకు బెదిరిస్తున్నావో నీ కథ ఏందో నీకే తెలియదు.విజయ డైరీలో ఐదు ఏళ్ల నుంచి ఏమేమి చేస్తున్నారో అన్ని తెలుసు మాకు అన్నారు. శిలాపలక ఎందుకు పగులగొట్టారని అడిగితే అన్సర్ లేదు అక్కడ సిసికెమెరాలు లేవు మీరు ఇవన్నీ పట్టించుకోరా? నేనేదో కుర్చిలో కూర్చున్నాని ప్రెస్టేషన్‌లో ఏదోదో మాట్లాడుతు న్నారు. ఎవరినైతే టచ్ చేయకూడదో వారి శిలాపలకను ఈ రోజు మీరు కాలువలో పడేశారు ఏమైనా అంటే నా వెనుకాల మంత్రులు బిసి జనార్దనరెడ్డి,ఫరూక్,టిజి భరత్‌ఉన్నారంటూ యంపడి,చైర్మన్ మాట్లాడుతున్నారని అరోపించారు. అంటే వాళ్లందరూ ఎందుకు ఉంటారు టిడిపి ప్రభుత్వాన్ని కాదని వైసిపి వాళ్లకు సపోర్టు చేస్తారా? కావాలనివారి పేర్లు చెప్పి వాళ్లనరు ఇబ్బందికి గురి చేయడము పద్దతి కాదన్నారు ఖచ్చితంగా శిలాపలకాలుఎ పగులగొట్టిన వారిని శిక్షించాలని చెప్పి యస్‌పి మరియు జిల్లా కలెక్టరు వినతి పత్రము ఇవ్వడము జరుగుతుందని చెప్పారు.

## చంద్రబాబు వద్ద మెహర్‌బానీ కోసమే సినిమా చూపించారు : చైర్మన్

**: గతంలో పీల్చి పిప్పి చేశారు**
**: అందరూ కష్ట పడ్డారు**
**: నా కుర్చిలో కూర్చువడంతో దానిని తీసివేశారు**
**: తమ్ముడిని ఇక్కడ డైరెక్టరుగా చేసేందుకే ఇదంతా?**



**నంద్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**
అళ్లగడ్డ ఎంఎల్‌ఎ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దగ్గర మెహర్‌బానీ కోసమే ఇక్కడ డైరీలోసినిమా చూపించారని డైరీ చైర్మన్ యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి అరోపించారు.బుదవారము డైరీలో చైర్మన్ మీడియా సమావేషములో మాట్లాడుతూ మీ కురి_్చలో మేము కూర్చుంటే అవేషము.రాదా మీ జగన్ డైరీ కోసమే ఇక్కడి డైరీని నాశము చేశారు.గతంలో ఈ డైరీ అప్పులో ఉండేది దానిని నేను వచ్చాకా 10 కోట్లు అదాయము వచ్చింది.జగన్ డైరీ నుండి రూ 2కోట్లు విజయా డైరీకి రావాల్సి ఉందని చెప్పారు.తాలు, అబ్బులలేరు నేను ఎంత మామ అంటు సినిమా చూపించారు. ఇటీవల మేము వరద బాదితులకు రూ 20లక్షలు విరాలం ఇచ్చామని చెప్పారు. భూషన్న పుణ్యమా అంటు ఇక్కడ ఇంత లాబాలు వచ్చాయి. ఇక్కడున్న హనుమంతు అనే ఉద్యోగి యండిని తిట్టా_రు కాబట్టి అతనిని తాను 6 నెలలు డిస్‌ప్లేయన్ అక్షన్ కింద పెట్టాం. దీనితో అతను అఖిలప్రియ వద్దకు పోయిన తనపై యస్‌టి ఎస్సి కేసు పెట్టించారు. అది కూడా ఏకంగా హైకోర్టులు వేశారు అక్కడి నుండి అళ్లగడ్డ డియస్‌పికి రావడముతో అయన విచారణ చేసి తొలగించారు. అందుకే అతను ఇక్కడున్న రామారావు శిలాపలకను కాలువలో అమెను ఇక్కడకు రప్పించి సినిమాచూపించారని అరోపించారు. కేవలము తన తమ్ముడిని ఇక్కడ డైరెక్టరుగా చేసకుని చైర్మన్‌గా చేయాలనే తప్పుడు అలోచనతో ఇదంతా చేస్తున్నారని అరోపించారు.ఇక్కడ పాలు కల్తి అని అరోపించారు. అది కల్తీ కాదు అలాగే పాత మిషన్‌లు స్థా_నము కొత్త_ మిషన్‌లు తెపించాము వాటిని మంత్రులు బిసి, జనార్దనరెడ్డి, ఫరూక్, భరత్‌లతో ప్రారంబోత్సవము చేయించాలని అలోచించామన్నారు. అలాగే ఈ కేంద్రానికి పునాది రామారావు, అందుకే అయన విగ్రహము పెట్టించాలని శిలాపలకను పక్కన పెట్టించామని చెప్పారు. డైరికి వైయస్ రాజశేఖరరెడ్డి కూడ మేలు చేశాడు ఇద్దరి విగ్రమాలు పెట్టి మంత్రులతో ప్రారంబోత్సవము చేయించాలని పక్కన పెట్టామని చెప్పారు. కేవలము తన తమ్ముడికి కోసమే ఇదంతా చేశారని అరోపించారు. తనను జగన్‌మోహన్‌రెడ్డి చైర్మన్ చేశారు.అందుకు తనకు కృతజ్ఞత ఉండదా అంటు ప్రశ్నించారు.మీరు అళ్లగడ్డలో ఏమి చేస్తున్నది రాష్ట్రంలో మొత్తం తెలుసు అన్నారు.తాను ఒక రైతులు కాబట్టి డైరీ ఏమిటనేది నాకు తెలుసు అన్నారు. మీ కుర్చిలో కూర్చుంటే మీకు కోపము రాదా? మంత్రులను పిలిచి నందుకే ఇంతా హడావుడా చేవారని అరోపించారు. వారిలాగే నేను చెయ్యను వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నా.

## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోని,అక్టోబరు 16,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనవాలు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసి ప్రారంభిస్తున్నామన్నారు. ఆ విధంగా ఈ పథకం కింద వస్తున్న నిధులను ప్రతిఒక్కరు సక్రమంగా ఉపయోగించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదకరం- రూరల్ సిఐ సుబ్రమణ్యం



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదాలకు మితిమీరిన వేగం,నిర్లలక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిసినా నిభందనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ నిండు ప్రాణాలు కోల్పోయి కుటుంబ సభ్యులకు.ఆత్మీయులకుతీరని దు:ఖం మిగులుస్తున్నారని రూరల్ సిఐ సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్‌లో రోడ్డు ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసేటపుడు జరిగే ప్రమాదాలు ఎక్కువగా తలకు తీవ్రగాయాలై మ ృతి చెందిన సంఘటనలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డు నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ వ ంతు క ృషిచేయాలని, ప్రమాదాలు జరినపుడు విధిగా సహకారం అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్‌తో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనానికి సంబంధించిన ద ృవపత్రాలు ,ఇన్సూ రెన్స్ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఓవర్ లోడుతో ప్రయాణం చేయకూడదని, ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మిచ్చి ప్రయాణం చేయడం వలన ప్రమాదాలు జరగవచ్చన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మినారాయణ, ఏఎస్ఐ జయంతి, సిబ్బంది, డ్రైవర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం ఫుల్.. అభివృద్ధి నిల్

**- ఏళ్లు గడుస్తున్నా సంత మార్కెట్‌ను ఏమాత్రం పట్టించుకోని పంచాయతీ సిబ్బంది**
**- ప్రతి సంవత్సరం టెండర్‌లో లక్షలు వసూళ్లు అవుతున్నా పంచాయతీ అభివృద్ధి మాత్రం నిల్**



**ఆలూరు రూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో ప్రతి బుధవారం వారపు సంత నిర్వహిస్తుంటారు. ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు, వ్యాపారస్తులు వస్తుంటారు. కాని ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారస్తులు చాలా ఇబ్బందులకు గురవుతునా న్రు. వ్యాపారస్తులు మరియు కూరగాయలు దుకాణాల నుంచి సుంకం వసూళ్లు చేస్తూ కనీసం వారికి షెడ్లు నిర్మించకుండా వారానికి ఒకసారైనా ఆ సంతలో ఉన్నటువంటి చెత్తా చెదారాన్ని తీసివేయకుండా అలానే వదిలివేయడంతో వచ్చే వినియోగదారులకు దుర్వాసన వస్తుండడంతో మాకు వ్యాపారాలు జరగడంలేదంటూ పలుమార్లు సుంకం వసూళ్ల చేస్తున్న వ్యక్తులకు తెలిపినా వారు పట్టించుకోవడంలేదంటూ వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు కూరగాయల వ్యాపారస్తులు మేం వినియోగదారులతో వ్యాపారం నిర్వహిస్తుండగా అక్కడ ఉన్నటువంటి పశువులు మా పై దాడిచేసి కూరగాయాలను తింటున్నాయని కూరగాయల వ్యాపారస్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేడు భారీ వర్షం కురవడంతో షెడ్లు లేకపోవడంతో అటు వ్యాపారంలేక ఇటు మా వస్తువులు కుళ్లిపోవడంతో మేం ఎలాంటి సుంకం చెల్లించుకోలేమని చెప్పినా కూడా మా గోడును పట్టించుకోకుండా మాకు చెల్లించాల్సిందేనంటూ డిమాండ్ చేస్తూ సుంకందారులు వారి నుండి సుంకం వసూళ్ల చేసుకుని వెళ్లిపోతున్నారని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కనీసం షెడ్లు నిర్మించి మాకు తగిన సౌకర్యాలు కల్పించాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు.



## సబ్‌జైల్ ను తనిఖీ చేసిన జడ్జి



**నందికొట్కూరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సర్వీస్ అథారిటి ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి సెక్రటరీ బి. లీలా వెంకట శేషాద్రి నందికొట్కూరు సబ్‌జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జైలులో ఉన్న ఖైదీలు ఏఏ కేసులలో వచ్చారని వివరాలను తెలుసుకొన్నారు. న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయవాదిని నియమించడం జరుగుతుందని అలాంటి వారు ఉన్నారా అని ఖైదీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. బయటకి వెళ్ళిన వారు సత్ప్రవర్తనతో మెలగాలని క్షణికావేశాలకు లోను కాకుండా సమాజంలో మంచిగా ఉండాలని తెలిపారు. అనంతరం సబ్‌జైల్ పరిసర ప్రాంతాలను,గదులను, ఆహార సదుపాయాలు ఎలా ఉన్నాయని వండిన వంటలను జడ్జి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వి.ఆరుణ్‌కుమార్, సబ్‌జైల్ సూపరిన్‌డెంట్ కె.జనార్ధన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వానలోనూ భూమిపూజ.....

**- ఇక అభివృద్ధి ఆరంభం - వంగాల శివరామిరెడ్డి**



**మిడుతూరు, అక్టోబర్16, ప్రభాతవార్త;**
రాష్ట్రంలో పల్లెల్లో అభివృద్ధి జాతర ఆరంభమైందని, ఇందులో భాగంగా జోరుగా వర్షం పడుతున్నా గొడుగులు చేత పట్టుకుని ఎంతో ఉత్సాహంగా సీసీ రోడ్లకు భూమిపూజ చేయడం జరిగిందని టీడీపీ నాయకుడు వంగాల శివరామిరెడ్డి తెలిపారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా తలముడిపి గ్రామంలో బుధవారం మైనార్టీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వంగాల మాటాల్డఉతూ గ్రామ పంచాయతీ వ్యవస్థలో అభివృద్ధి నీరుగారిపోయిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికై నిధులు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో పల్లెల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణారెడ్డి, ఎంపీడీఓ దశరథరామయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఓ జయంతి, సోమన్న, చిన్న దస్తగిరి, గోపాల్, షాక్, పకీరమద్, గోవిందు, రాముడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగతో గ్రామాలకు మహార్ధశ..!

**– ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాలకు మహర్ధశ కలిగిందని ఆలూరు తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిధిలోని హులేబీడు,తుంబళబీడు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమాన్ని నాయకులు,కార్యకర్తలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సిసిరోడ్లు,మినీ గోకులం షెడ్లకు భూమిపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు ప్రతిపల్లెలో ఉన్న ప్రతి సమస్యను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్‌ను ఆయా గ్రామాల నాయకులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వినర్ అశోక్ యాదవ్,పంచాయతీ రాజ్ ఏఈ,ఏపిఓ,మాజీ సర్పంచ్ తుంబళబీడు వెంకటేష్,హులేబీడు,తుంబళబీడు టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,యువ నాయకులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే..!

**- గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ**



**కౌతాళం, అక్టోబర్16, ప్రభాతవార్త;**
మండలేంద్రమైన కౌతాళంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూమిపూజ చేశారు. పల్లె పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్, కనకదాసు, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వ ఏసి ఎమ్మెల్యే స్మరించుకున్నారు. భారీ వర్షాన్ని లెక్కజేయకుండా అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, డీఈ రంగస్వామి, తహసీల్దార్ మల్లికార్జున స్వామి, ఎంపీడీఓ సుబ్బరాజు, ఏఈ నాగమల్లయ్య, పీఆర్ ఏఈ శ్రీనివాస్, వైసీపీ మండల కన్వీనంరర ప్రహ్లాద్ దేశయ్‌స్వామి, ఎంపీపీ అమరేశ, వస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కో ఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నదిచాగి రామన్నగౌడ, బాపురం గురునాథరెడ్డి, ఏకాంరెడ్డి, చెన్నబసప్ప, అనిల్‌కుమార్, బుచ్చయ్య, మహేష్, అవతారం, సమ్మద్, తిక్కయ్య, ఈశప్ప, శివరామ్, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బదలీ ఉద్యోగులను ఘనంగా సన్మానించిన యస్‌పి

**నంద్యాల, హస్పటల్,అక్టోబర్ 16,ప్రభాతవార్త**
పోలీసు శాఖలో పని చేస్తున్న బదలీపై వెళ్లుతున్న ఉద్యోగులను యస్‌పి ఘనంగా సన్మానించారు.బుదవారము నంద్యాల జిల్లా యస్పఇ అదిరాజ్‌సింగ్ రానా అద్వర్యంలో నంద్యాల జిల్లా పోలీసు కాన్పురెన్సు హాల్ నందు ప్రయోషన్,పై ఎఓ గా అనంతపురము జిల్లా 14బెటాలియన్‌కు బదలీపై వెల్లుతున ఒన నిజాముద్దిన్ , అర్ఐగ్రా ప్రమోషన్‌పై అక్టోపన్‌కు వెల్లుతున్న బిరామ్మోహన్,బదలీపై వెల్లుతున్న అర్‌యస్ఐ వీరన్నలకెఉ అత్మీయ వీడికోలు సమావేషము ఘనంగా నిర్వహించారు. ఈసందర్బముగా జిల్లా యస్‌పి మాట్లాడుతూ నిజాముద్దిన్ నంద్యాల జిల్లానందు సుమారు ఒక సంవత్సరము 10నెలల పాటు జిల్లా పోలీసు వాఖకు సేవలదించితన సొంత జిల్లాకు బదలీపై వెల్లడము సంతోషమంగా ఉందని నంద్యాల జిల్లా డిపిఓ కార్యాలయం నందు ఎఎఓగా పోలీసు శాఖకు విష్టిమైన సేవలు అందించడము జరిదిందని మిగిలిన ఉదో్యగ జీవితములో దేవడు అయురాగ్యోలు ప్రసాదించి సుఖసంతోషాలతో జీవించాలని మరియు ప్రమోషన్‌పై రిజ్వరుఇన్స్పెక్టరు అక్టోపస్‌కు బదలీపై వెల్లుతున్న రామ్మోహన్ బదలీపై వెల్లుతున్న అర్‌యస్ఐ వీరన్న వారి ఉద్యోగ జీవితములో ప్రజలకు మంచి సేవలు అందించిపోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగ జీవితములో మరింత ముందుకు సాగాలని అన్నారు. అనంతము వారిని శాలువలతో కప్పి సన్మానించారు.



## ట్రాన్స్ జెండర్‌కు సమాన అవకాశాలు కల్పిస్తాం..




**నంద్యాల అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి**
సమాజములో పురుషులు స్త్రీలతో పాటు ట్రాన్స్‌జె oడర్లకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు.బుదవారము కలెక్టరేట్ సెంటినరీ హాల్లో ట్రాన్స్ జెండర్‌ల అవగాహణ కార్యక్రమంలో కలెక్ట_రు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ట్రాన్స్జెండర్లు మెరుగైన జీవితాన్ని అవలంబించేందుకు పురుషులు, స్త్రీలతో పాటు సమాన అవకాశాలు కల్పిస్తూ ఉపాది మార్గాలు చూపిస్తామని కలెక్ట_రు చెప్పారు. జిల్లాఓ 240 మంఇ పించను పొందుతున్నట్టు వైద్యవాఖ నివేదికల్లో 6980 మంది ఉన్నట్లు ఎన్జీవో సంస్థలు వెయ్యి మంది ఉన్నట్లు రకరకాలు గుణాంకాలు చేబుతున్నాయని నిజమైన ట్రాన్స్జెండర్ల జాబితాను సమర్పించాలని సంబందిత ఎన్జీవో సంస్థలను కలెక్టరు కోరారు. ట్రాన్సుజెండర్లు ఏ ఏరియాలో ఉన్నారు. ఎ ంత మందికి రేషన్ కార్డు అదార్ కార్డు ఓటర్ కార్డులు ఉన్నాయి ప్రస్తుతము వారు చేస్తున్న పనులు వారితో పాటు జీవిస్తున్న వ్యక్తుఉలు తదితర వివరాలను వారం రోజుల్లో ఇవ్వాలని సంబందిత అదికారులు ఎన్జీవో సంస్థలను కలెక్టరు అదేశించారు.బారత ప్రభుత్వం జారీ చేసిన ట్రాన్సుజెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ అఫ్ రైట_్స చట్టాన్ని 2019లో జారీ చేసిన చట్టం మేరకు బిక్షాటన అసభ్యప్రవర్తనర వ్యబిచారము మూడు అంశాలను పరిగిలోనికి తీసుకుని ప్రభుత్వం తరువున లబ్ది చేకూర్చేందుకు అవకాశము ఉంటుందన్నారు. సమాజములో ట్రాన్స్ జెండర్లనరు వేరు చేసి మనోబావాలు దెబ్బతీయడము ఉద్దేశం కాదని మీ అభ్యున్నతికి వికాంగుల శాఖ పని చేస్తున్నదని కలెక్ట_రు వివరించారు.గతంలో తాను పని చేసిన జిల్లాల్లో ట్రాన్సెజెండర్ల సమస్యలు తన దృష్టికి వస్తే సంబందిత అదికారులతో వాల్లు నివసిస్తున్న కాలనీలకు వెళ్లి లబ్ది చేకూర్చామన్నారు.ఇదే తర లో ఎజిలోని నిబందనల మేరకు ట్రాన్సు జెండర్లకు మెరుగైన జీవితాన్ని అవలింబించేం దుకు ప్రభుత్వం తరువున భరోసా కల్పిస్తున్నామన్నారు. జిల్లాఓ 42మంది హెచ్ఐవి సేషెంట్లు ఉన్నారని ట్రాన్సజెండంర్లు కూడా తమ అరోగ్యన్ని పరిరక్షించుకోవాలన్నారు. అందరికి రేషన్ కార్డులు అదార్‌కార్డుఉ ఓటరు కార్డులు మంజూరు చేస్తామని కలెక్ట_రు తెలిపారుపించను పొందుతున్న 240 మందికి ట్రాన్సుజెండర్లను 24స్వయం సంఘాలుగా 15 రోజుల్లో ఏర్పాటు చేసి విదివిదానాలపై అవగామణ కల్పించాలని డిర్డిఎ పిడి మెప్మా పిడిలను కలెక్టరు అదేశించారు. అసక్తి గల వృత్తులపై నైపుణ్యాగన్ని ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాలు కూడా కల్పిస్తామని కలెక_్టరు చెప్పారు. జిల్లాఓ నూతనంగా మెడికల కాలెజి వచ్చిందని ప్రభుత్వ సర్వజన వైద్యశాల అప్గేడ్ అయిన నేపథ్యంలో మెడికల్ బోర్డు ఏర్పాటుకు మూడు రోజుల్లో ఫైల్ సర్కులేట్ చేయాలని డియంహెచ్ఎ జిజిహెచ్‌సూపడెంట్‌ను కలెక్టరు అదేశించారు. అసుపత్రిలో ప్రత్యేక ఓపి బ్లాక్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాఓ హౌసింగ్ స్కీం కింద కేటాయించిన 70 మంది ఐడి వివరాలను తీసుకుని విచారిస్తా మన్నారు. అలాగే నూతన పాలసీ ప్రకరాము జిల్లాఓని ట్రాన్సుజెండర్‌ల అందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. ఒక్కొఒక్కో ఇంటిక నిర్మాణానకి మూడున్నర నుండి నాల్గు లక్షలు రూపాయలు వరకు ప్రభుత్వం భరిస్తుందన్నారు. ట్రాను_స్జెండర్లందరూ ఐక్యమత్యంగా ఉండి మీ హక్కులను మీరు సాదించుకోవాలన్నారు. ప్రి మూడు నెలలకు ఒక సారి సమావేషంలో నిర్వహించి ట్రాన్సుజెండర్ల సమస్యలకు పరిస్కారము చూపిస్తామన్నారు.